


**అధ్యక్షులు అధ్యక్షులు హెన్రి బి. ఐరింగ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు

# కుటుంబాలు నిరంతరము కలిసి ఉండగలవు

**కు**టుంబాలను నిరంతరము బంధించు యాజకత్వ శక్తి దేవుని గొప్ప వరాలలో ఒకటి. రక్షణ ప్రణాళికను అర్థం చేసుకొను ప్రతి ఒక్కరు ఆ నిత్య దీవెనను కోరతారు. యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధులు సంఘపు ప్రతిష్ఠిత దేవాలయాలలో జరుగు ముద్రించు ఆచారకర్మలలో మాత్రమే కుటుంబాలు నిరంతరము కలిసి ఉండగలవన్న వాగ్దానమును దేవుడు చేయుచున్నారు.

దీనిని సాధ్యము చేయగల యాజకత్వ తాళపుచేతులు కర్ట్‌లాండ్ దేవాలయములో ప్రవక్తయైన ఏలీయా చేత జోసెఫ్ స్మిత్‌కు ఇవ్వబడ్డాయి. ఆ యాజకత్వపు తాళపుచేతులు యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘంలో జీవించుచున్న ప్రవక్తల ద్వారా ఆటంకము లేని విధానములో వర్తమాన కాలానికి అందించబడ్డాయి.

"భూమిమీద మీరు వేటిని బంధింతురో, అవి పరలోకమందును బంధింపబడును. భూమిమీదు మీరు వేటిని విప్పుదురో, అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మత్తయి 18:18) అని రక్షకుడు తన మర్త్య పరిచర్యలో కటుంబాలను ముద్రించు శక్తిగురించి తన ప్రధాన అపొస్తలుడైన పేతురుతో ప్రస్తావించినప్పుడు ఈ మాటలు పలికెను.

కేవలము సిలెస్టియల్ రాజ్యములో మనం కుటుంబాలుగా నిరంతరము జీవించగలము. అక్కడ మన పరలోక తండ్రి మరియు రక్షకునితో కుటుంబాలలో ఉండగలము. ఆ మనోహరమైన అనుభవాన్ని ప్రవక్తయైన జోసెఫ్ స్మిత్ సిద్ధాంతము మరియు నిబంధనలలో వర్ణించెను:

"రక్షకుడు ప్రత్యక్షమైనప్పుడు ఆయన ఉన్నవిధముగా మనమాయనను చూచెదము. ఆయన మనవలె మనుష్యుడని మనము చూచెదము.

"ఇక్కడ మన మధ్య ఉన్న సమాజ వ్యవస్థయే అక్కడ మనమధ్య నుండును, కేవలము అది నిత్య మహిమతో జతచేయబడి ఉండును, ఆ మహిమను ఇప్పుడు మనం ఆనందించుట లేదు" (సి మరియు ని 130:1–2)

మన కుటుంబాలలో మన సంబంధాలలో ధైర్యముతో మనం పరలోక ప్రమాణాలకొరకు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవచ్చని ఈ లేఖనము మనకు ఉపదేశిస్తుంది.

మీలో చాలామంది, యౌవనులు, వృద్ధులు దానిని చేస్తున్నారు. మిమ్మల్ని కలిపి ముద్రించే ఆ విధిని పొందని పూర్వికులు పేర్ల కొరకు మీరు వెదికారు.

యాజకత్వ శక్తితో కుటుంబాలుగా ముద్రింపబడక, జీవించుచున్న బంధువులను మీలో దాదాపు అందరు కలిగియున్నారు. యాజకత్వ విధులు పొంది, వారు దేవునితో చేసిన నిబంధనలను పాటించకుండా ఉన్న జీవించుచున్న బంధువులను అనేకులు కలిగియున్నారు. సహాయము చేయుటకు విశ్వాసముతో ఆ బంధువులందరిని చేరుకొనునట్లు దేవుడు మిమ్మల్ని దీవించును. ఇతరులను ఆయన యొద్దకు తీసుకొని వచ్చుటకు బయలుదేరు శిష్యులు కొరకు ప్రభువు చేయు వాగ్దానమును మీరు కలిగియున్నారు:

"ఎవరైతే మిమ్ములను చేర్చుకొనునో, అక్కడ నేనును ఉందును, ఏలయనగా నేను మీ యెదుట వెళ్లెదను. నేను మీ కుడిచేతివైపున, మీ ఎడమవైపున ఉందును, నా ఆత్మ మీ హృదయములందుండును, మిమ్ములను ఎత్తుకొనుటకు మీ చుట్టూ నా దేవదూతలు కావలియుందురు" (సి మరియు ని 84:88).

నా ఆఫీసు కిటికీలోనుండి నేను అను దినము పెండ్లి కుమారులు, పెండ్లి కుమార్తెలు అందమైన పుష్పాలు, ఎగిసిపడే నీటిధారల మధ్య తమ ఛాయాచిత్రాలను తీసుకొనుటను చూస్తాను. తరచు పెండ్లి కుమారుడు పెండ్లికుమార్తెను తన చేతులలో ఎత్తుకొని నడుస్తాడు, కనీసం తూలుతూ కొన్ని అడుగులు వేస్తాడు, అప్పుడు ఛాయాచిత్రగ్రాహకుడు వివాహ చిత్రాలను తీస్తాడు. ప్రతిసారి అది నేను చూచినప్పుడు, నాకు తెలిసిన జంటల గురించి నేను ఆలోచిస్తాను వారి కొంతకాలము తరువాత-కొన్నిసార్లు తమ వివాహము అయిన కొద్దికాలములోనే జీవితము కష్టతరమైనప్పుడు వేరే విధాలుగా ఒకరినొకరు ఎత్తుకొనివెళ్లవలసి వచ్చేది. ఉద్యోగాలు కోల్పోవచ్చు. పిల్లలు గొప్ప సవాళ్లతో జన్మిస్తారు. అస్వస్థత కలుగును. అప్పుడు-చేయుటకు మనకు సులభతరమైనప్పుడు-ఇతరులు మనకు చెయ్యాలి అనుకునే దానిని మనం ఇతరులకు చేసే వాటిని కలిగియున్న అలవాట్లు-మనలను పరీక్షించే ఆ సమయాలలో, మనము కలిగియున్నాము అనుకునే దానికి కంటే ఎక్కువ సామర్థ్యము అవసరమైనప్పుడు మనలను వీరులుగాను, వీరనారీలుగాను చేస్తాయి.

దేవుని సన్నిధికి మనం తీసుకొని వెళ్లగల సంబంధమును మన కుటుంబాలకు ఋణపడి ఉన్నాము. మనం నొప్పించడం లేదా నొచ్చుకోవడం చేయకుండా ప్రయత్నించాలి. మనం వెనువెంటనే, పూర్తిగా క్షమించుటకు నిశ్చయించుకోవాలి. మనకంటే ఇతరులనే ఎక్కువ సంతోష పెట్టుటకు ప్రయత్నించాలి. మన మాటలలో దయకలిగి ఉండాలి. వీటన్నటిని చేయుటకు ప్రయత్నించినప్పుడు, మనం పరిశుద్ధాత్మను మన జీవితాలలోనికి, ఇతరుల జీవితాలలోనికి ఆహ్వానిస్తాము.

నేను మీకిచ్చే అభయం ఏమిటంటే, ప్రభువు సహాయముతోను, పశ్చాత్తాప హృదయాలతోను, నిరంతరము మనం ఎటువంటి జీవితాన్ని జీవించాలనుకుంటామో దానిని కొద్దిగా అవగాహన చేసుకోగలము. పరలోక తండ్రి మనల్ని ప్రేమిస్తున్నారు. ఆయన యొద్దకు మనం తిరిగి రావాలని ఆయన కోరుతున్నారు. రక్షకుడు, తన ప్రాయశ్చిత్త బలముతో మనం పరిశుద్ధ దేవాలయాలలోనికి వెళ్ళి, నిబంధనలు చేసుకొని తరువాత వాటిని పాటించుటకు, తరువాత తిరిగి ఇంటికి చేరుకొని నిరంతరము సిలెస్టియల్ మహిమలో కుటుంబాలతో జీవించుటకు మన హృదయాలలో మనం చేసుకోవలసిన మార్పును సాధ్యం చేస్తుంది.

---

**ఈ సందేశమునుండి బోధన**

నిత్య కుటుంబాల సిద్ధాంతమును మీరు పంచుకొన్నప్పుడు, పన్నెండు మంది అపొస్తలుల సమూహనకు చెందిన ఎల్డర్ రిచర్డ్ జి. స్కాట్ చెప్పింది పరిగణించండి: "ఎల్లప్పుడు కుటుంబాలను బలపరచుటకు ప్రయత్నించండి. దేవాలయంలో కుటుంబాలు ముద్రింపబడు ఆవశ్యకతను దర్శనముతో బోధించండి. . . . దేవాలయపు ముద్రింపబడు విధుల గురించి మీరు దర్శనమును కలిగియున్నప్పుడు, భూమిమీద దేవుని రాజ్యమును నిర్మించుటలో మీరు సహాయపడుదురు" ("నేను మీకొక మాదిరిని ఇచ్చియున్నాను." లియహోనా, మే 2014, 34). మీరు బోధించుచున్న వారు దేవాలయములో ముద్రింపబడు ఆవశ్యకతను గురించి దర్శనమును పెంపొందించుకొనుటకు మీరేవిధంగా సహాయపడగలరు? ఇంకా ముద్రింపబడని వారు ఆ విధిని పొందుటకు తీసుకొనవలసిన చర్యలను చర్చించుటకు వారిని ఆహ్వానించండి. ముద్రింపబడిన వారు తమ నిరంతర కుటుంబము గురించిన దర్శనమును కలిగియుండి, ఒకరితోనొకరు తమ సంబంధమును మెరుగుపరచుకొనుటకు ఏవిధంగా పాటుపడగలరో చర్చించుటకు ఆహ్వానించండి.

## యువత

# నా కుటుంబముతో నిత్యత్వమునకు ముడివేయబడ్డాను

లారా బర్టన్ చేత

నేను మూడు సంవత్సరాల వయస్సులో దత్తత తీసుకోబడినప్పుడు, నా కన్నతల్లి ఆ దత్తతను ఖాయం చేయుటకు నాకు పన్నెండేళ్ల వయస్సులో నా తల్లిదండ్రులు నాకు నా సంఘ విధులు జరిపించుటకు అంగీకరిస్తేనే దానికి అనుమతిస్తానని చెప్పింది. ఆ ఎంపికను చేయుటకు నాకు తగినంత వయస్సు కలిగియుండాలని ఆమె తలచింది కాని వేచియుండుట చాలా కష్టముగా ఉండెను.

అవును, నా స్నేహితులలో అనేకమంది వారికి ఎనిమిది సంవత్సరాలు వచ్చినప్పుడు బాప్తీస్మము తీసుకోవడం చూసి కష్టముగా ఉండెను కాని నాకు 12 సంవత్సరాలు వస్తే గాని నన్ను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు, ఐదుగురు నాకంటె పెద్దవారైన తోబుట్టువులతో ముద్రింపబడలేనని తెలుసుకొనుట మరింత కష్టముగా ఉండెను. నాకెమైనా జరుగుతుందేమో, వారితో నేను ముద్రింపబడలోనేమోనని నేను భయపడ్డాను.

నా పన్నెండవ పుట్టినరోజు వచ్చినప్పుడు, నా బాప్తీస్మము మరియు నా కుటుంబముతో ముద్రించబడటం ప్రణాళిక చేసుకోవడం మొదలు పెట్టాము. ఏ దేవాలయములో మేము ముద్రింపబడాలోనా తల్లిదండ్రులు నన్ను ఎంపిక చేయనిచ్చారు. సాన్డియాగో క్యాలిఫోర్నియా దేవాలయము అత్యంత సుందరమైనదని నెనెప్పుడు అనుకునేదాన్ని, కాబట్టి ముద్రణ కొరకు క్యాలిఫోర్నియాకు వెళ్ళుటకు నా కుటుంబమంతా అంగీకరించింది.

నా తల్లిదండ్రులు, నా తోబుట్టువులతో నిత్య కుటుంబముగా అగుటకు నేను వేచియుండలేక పోయాను. నా ముద్రణ సమయంలో, పరిశుద్ధాత్మను నేను బలంగా అనుభూతిచెందాను, దానిని మాటలలో చెప్పడం కష్టము. చివరకు నేను నా కుటుంబముతో ముద్రింపబడ్డాను, వారితో నేనునిత్యము జతచేయబడ్డానని తెలుసు కాబట్టి, నా ఆందోళనకర భావాలు శాంతి, సమాధానాలతో నింపబడ్డాయి.

***రచయిత్రి యూటా, అ.సం.రాలో నివసిస్తున్నది.***

## పిల్లలు

# దేవాలయము తట్టు చూచుట

యాజకత్వము వలన నిత్యత్వమునకు మన కుటుంబముతో ముద్రింపబడుటకు దేవాలయానికి వెళ్ళే అవకాశన్ని మనం కలిగియున్నామని అధ్యక్షులు ఐరింగ్ వివరించును. మీకు ఇష్టమైన దేవాలయపు చిత్రాన్ని గీసి లేదా కనుగొని మీరు అనుదినము చూచే స్థలంలో దానిని ఉంచండి. ఏదోఒక రోజు మీరు దేవాలయానికి వెళ్లడానికి ఏవిధంగా సిద్ధపడతారో ఒక జాబితాను తయారుచెయ్యండి.

© 2015 by Intellectual Reserve, Inc. 2015 చేత అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *First Presidency Message, June* యొక్క అనువాదము. Telugu. 12586 421.

# యేసు క్రీస్తు యొక్క లక్షణాలు: సద్గుణము

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదవండి మరియు ఏవిధంగా పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకండి. రక్షకుని దైవిక లక్షణాలు అర్థం చేసుకొనుటవలన ఆయనయందు మీ విశ్వాసాన్ని పెంచి, దర్శించు బోధన ద్వారా మీరు కనిపెట్టే వారిని ఏవిధంగా దీవించగలదు? అధిక సమాచారము కొరకు reliefsociety.lds.org వెళ్ళండి.*

రక్షకుని లక్షణాలను తెలిపే దర్శించి బోధించు సందేశముల యొక్క క్రమములో ఇది భాగము.

**విశ్వాసము, కుటుంబము, ఉపశమనము**

"నీ ఆలోచనలు నిరంతరము సుగుణముతో అలంకరింపబడనీయుము; అప్పుడు నీ ఆత్మస్థైర్యము దేవుని సముఖమందు బలమైనదిగా ఎదుగును. యాజకత్వపు సిద్ధాంతము ఆకాశమునుండి కురియు మంచుబిందువుల వలే నీ ఆత్మమీదకు దిగివచ్చును." (సి మరియు ని 121:45).

సద్గుణమంటే ఏమిటి? అధ్యక్షులు జేమ్స్ ఈ. ఫౌస్ట్ (1920–2007) ఇలా చెప్పారు: "సద్గుణము దాని పూర్తి అర్థములో మన గుణమును ఏర్పరచుకొనుటలో మనకు సహాయపడే నీతియొక్క అన్ని స్వభావాలను తనలో కలిగి ఉంటుంది."[1] అధ్యక్షులు గార్డెన్ బి. హింక్లి (1910–2008) దీనిని చేర్చారు: "దేవుని ప్రేమ సమస్త సద్గుణానికి, సమస్త మంచితనానికి, సమస్త గుణ బలానికి మూలము."[2]

స్త్రీలకు మరియు గుణానికి ఉన్న సంబంధం గురించి, పన్నెండుమంది అపొస్తలుల సమూహానికి చెందిన ఎల్డర్ డి. టాడ్ క్రిస్టాఫర్సన్ ఇలా చెప్పారు: "స్త్రీలు తమతో ఈ లోకానికి దైవిక వరమైన ఒక ప్రత్యేకమైన సుగుణాన్ని తీసుకొని వస్తారు, అది వారిని విశ్వాసము, ధైర్యము, సహానుభూతి, సంబంధాలలో, సంస్కృతులలో ప్రక్షాళణ వంటి లక్షణాలను పంచుటలో నిపుణులుగా చేస్తుంది. . .

"సహోదరీలారా, మీ సాంగత్యాలన్నిటిలో, మీ నీతిబలానికి మూలాధారమైన మీ పరలోక తండ్రియైన దేవునితో మీ సంబంధాన్ని ఎల్లప్పుడు మీరు మొదట ఉంచాలి. క్రీస్తు శక్తి తండ్రి చిత్తానికి ఏకాగ్ర దృష్టితో కూడిన ఆరాధన వలన కలిగిందని గుర్తుంచుకోండి. . . . తండ్రికి, కుమారునికి అట్టి శిష్యురాలిగా ఉండుటకు ప్రయత్నించండి, అప్పుడు మీ ప్రభావము ఎప్పటికి తగ్గదు."[3]

***అదనపు లేఖనాలు***

సామెతలు 24:3–5; ఫిలిప్పీయులు 4:8; 2 పేతురు 1:3–5; ఆల్మా 31:5; సి మరియు ని 38:23–24

***లేఖనాలనుండి***

నేడు, విశ్వాసముతో కూడిన సద్గుణముగల స్త్రీలు రక్షకుని సమీపిస్తారు. లూకా 8 లో, 12 సంవత్సరాలుగా రక్తస్రావముతో బాధపడుతున్న ఒక స్త్రీ స్వస్థత పొందలేకపోయెను. ఆమె "(క్రీస్తు) వెనుక వచ్చి, ఆయన వస్త్రపు చెంగు ముట్టినప్పుడు" ఆమె స్వస్థతను ఆశించింది: వెంటనే ఆమె రకస్రావము (నిలిచిపోయెను). . . . యేసు ఎవడో నన్ను ముట్టెను, ప్రభావము నాలోనుండి వెడలి పోయినదని నాకు తెలిసినదనెను." ఈ సద్గుణముగల స్త్రీ ఆయన యెదుట సాగిలపడి "ప్రజలందరి యెదుట" ఆయనను ముట్టెనని మరియు "వెంటనే స్వస్థపడెనని చెప్పెను. అందుకాయన కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను, సమాధానము గలదానివై పొమ్మని ఆయనతో చెప్పెను." ( లూగా 8:43–48 చూడండి; 6:17–19 కూడా చూడండి).

క్రీస్తును సమీపించుటకు విశ్వాసముతో, ధైర్యముతో మనం ఎన్నుకొనినప్పుడు ఆయన తన సుగుణము5 ద్వారా స్వస్థపరచగలరు, సాధ్యంచేయగలరు, బలపరచగలరు మరియు సంతోషపరచగలరు.

వివరణలు

1. జేమ్స్ ఈ. ఫౌస్ట్, "The Virtues of Righteous Daughters of God," *Liahona,* మే 2003, 108.
2. గార్డెన్ బి. హింక్లి, "Excerpts from Recent Addresses of President Gordon B. Hinckley," *Ensign,* ఏప్రిల్ 1996, 73.
3. డి. టాడ్ క్రిస్టాఫర్సన్, "The Moral Force of Women," *Liahona,* నవం. 2013, 29, 31.
4. సుగుణానికి శక్తికలదు (మార్కు 5:30 చూడండి).
5. లేఖన దర్శినిలో, "యాజకత్వము" ఈ విధంగా నిర్వచించబడింది: "నరుని రక్షణ కొరకు సమస్త విషయాలలో పనిచేయుటకు దేవుడు నరునికి ఇచ్చు శక్తి మరియు అధికారము." (సి మరియు ని 50:26–27).

## *దీనిని పరిగణించండి*

*చిన్న బిడ్డలనుండి వంచన లేకుండా ఉండుటను గూర్చి మనమేమి నేర్చుకొనగలము? (లేఖనములకు మార్గదర్శి, "వంచన" చూడుము.)*

© 2015 by Intellectual Reserve, Inc. చేత అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రా లో ముద్రించబడినది. ఆంగ్ల అనువాదము: 6/14. ఆంగ్ల అనువాదము. అనువాద ఆమోదము: 6/14. Translation of *Visiting Teaching Message, June 2015* యొక్క అనువాదము, Telugu. 12586 421.